The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు — దక్కను

107170 GOLAKONDA PATRIKA HYDERABAD D.

సం. ౮ — ౫ | ప్రజోత్పత్తినామ సంవత్సర మాఘ శు॥ ౯ బుధవారము 28-1-31 | సంచిక ౭౦

కాంగ్రెసు నాయకుల విడుదల

రాజప్రతినిధి పూర్వపు ఆజ్ఞలను రద్దుచేసెను.

ఇర్విన్ ప్రభువు గాంధీ జవాహరలాలు నెహ్రూ మున్నగు కాంగ్రెసు [illegible] కమిటీ సభ్యులను విడుదలచేయుట కాజ్ఞాపించెను క్రిమినల్ లా సవరణచట్టమును ప్రకారం [illegible] చేసిన యుత్తరువును ఉపసంహరించుకొనెను.

గాంధీజీ రౌండుటేబిల్ చర్చలలో పాల్గొనునా?


భారతదేశ రాజప్రతినిధులగు లార్డు ఇర్విన్ గారు గాంధీ, జవాహరలాలు మొదలగు కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులను విడుదల చేయుటకు [illegible] వ తేది [illegible] ఉత్తర్వొసగిరి. కార్యనిర్వాహక సంఘమును అక్రమ సంఘముగా ప్రకటించిన [illegible] సవరణ చట్టము ననుసరించి రద్దుచేసిరి.

మహాత్మా గాంధీ.

రాజప్రతినిధి ప్రకటన

ప్రధాన మంత్రిగారు చేసిన ప్రకటన [illegible] మహాసభ సభ్యులను [illegible] నుండి [illegible] సభ్యులు [illegible]

మువారు అభిప్రాయ మొసగినారు. అదిగాక [illegible] ప్రభుత్వమువారు [illegible] అంగీకరించిరి. ముందువారు సమావేశ పరచునట్టి శాసనవిరుద్ధము గాదు. ఇదివరకు దేశీయమహాసభ కార్యనిర్వాహక సంఘము గాఫోజ్దారి సవరణచట్టము క్రింద ప్రకటింప బడెను. అట్టి చట్టమును అన్ని రాష్ట్రముల వారును రద్దుచే



పండిత జవహరిలాలు నెహ్రూ

సెనరు. ప్రస్తుతము సభ్యులుగాగల గాంధీ మొదలగువారిని లేక 1930 సం॥రము నుండి సభ్యులుగాగల వారిని విడుదల చేయువిధానము అవలంబింపబడును. దేశమునందు శాంతికలుగుట కవకా

విశ్వసించు చుండుటచే ప్రభుత్వము వారెట్టి షరతులను కోరకుండనే విడుదల చేయుచున్నారు.

భారత దేశ ప్రభుత్వ సామరస్యము

మేము విధానమును ప్రధానమంత్రిగారి ప్రకటనము ఆచరణకు తెచ్చు యోగ్యత గలది [illegible] దేశమునందు శాంతి నెలకొల్పు నభిప్రాయముతో అవలంబించినాము. వారి సమస్యల [illegible] మూడో భావముతో [illegible] [illegible] కలుగ జేయుటకు [illegible]

లీలావతిగారిని అవమానపరచుట

[illegible]

లీలా — [illegible]

మి — [illegible]

లీలా — [illegible]

లీలా — ఆది [illegible] స్త్రీలను, కొట్టుటకు, [illegible] గాయము [illegible]

దేనికైన సత్యాన్వేషణ [illegible] లీలావతిగారికి [illegible] తెలిసెను. డాక్టరు [illegible] లీలావతిగారి [illegible] [illegible] లీలావతి [illegible] [illegible]

గ్రామ సమాచారములు

గద్వాల

(ఒక విలేఖరి)

శ్రీ శ్రీ శ్రీ మహారాణిగారు ప్రజలయొక్క సౌకర్యములకై కొన్ని మంచి వసతులు గలిగించుచున్నారు ప్రస్తుతము తాలూకుదారు సా॥ గారు చేయుచున్న యేర్పాట్లు మిక్కిలి శ్లాఘనయముగా నున్నవి పురపారిశుద్ధ విషయమునసేమి రోడ్లు వేయించుట యందేమి రోడ్లవెంబడి విద్యుద్దీపములు నిర్మించుట యందేమి బహుశ్రద్ధగా పనిచేయుచున్నారు స్టేషనునుండి గ్రామమువరకు రోడ్డువేయించి విద్యుద్దీపములు కట్టించి ప్రయాణీకులయొక్క దురవస్థను మాన్పిరి గ్రామమందు నాల్గు బజారులలో విద్యుద్దీపముల నిర్మించి పురముయొక్క శోభను హెచ్చింప జేసిరి గద్వాలకట్టి యదృష్టమెన్నడు పట్టియుండ లేదు కాని ఎర తరము ధూళియసుకతో నిండియున్న బజారురోడ్డు విషయమింత వరకు గమనించరైరి రెండు నెలలలో తెలియుతో అవికూడ నింతలో బాగు చేయించెదరని వినుచున్నాను ఇక నొక ముఖ్య విషయమేమనగా ప్రజలకు వంట చెరకులయొక్కయు నీటియొక్కయు యిబ్బందులు చాలయున్నవి వీటికొరకై మిక్కిలి కష్టపడుచున్నారు కావున దయార్ద్ర హృదయులగు శ్రీమహారాణీగారును, తాలూకుదారు గారును తమ ప్రజలయెడ కనికరించి నీటికొట్టములనిర్మించి వంట చెరకుకొరకు యేర్పాటు చేయించి యీరెండు యిక్కట్టుల బాపిరేని ప్రజలెల్ల జన్మజన్మలకై యుండగలరు తమ ప్రజలయొక్క సౌఖ్యముకొరకే ప్రభువులకు ఆనంద శ్రేయోదాయకములుగదా! యింతేకాక యన్ని విషయముల సౌకర్యములు గలిగించి ప్రజలయొక్క స్తోత్రములకు పాత్రులై గద్వాల ప్రఖ్యాతిగాంచ చిత్తమునకెక్కించు యుచితమాత్రము చాలకోపాటియని నమ్ముచున్నాను

శ్రీరామ పట్టాభిషేకోత్సవము

గుంటూరునుండి ఎల్లుపాలెమునకు పోగి స్వాహాన్నదాతగారు విచ్చేసి, పురప్రముఖులు యాదమ్మందిరములో శ్రీకేశవ మండలివారి యాజమాన్యము శ్రీచంద్రవారోత్సవం వారి దేవాలయమందు, సంపూర్ణ రామాయణము ఆరంభిపబడెను అదియంచి పట్టాభిషేకము వరకు ఆయనను ౧౦ర గ౦॥ నుంచి ౧౨ గ౦॥ వరకు దాసుగారి వాగ్ఝరీధురముచే, ప్రేక్షకుల ఆనందాంబుధిలోను, లోలవాడించు చుండెను ఈ పురములో కష్టస్థుల్కయు ఆయిన మా॥ డేం॥ వెంకటేశ్వరావుగారిచే శీతా కల్యాణ మహోత్సవము, జయప్రదముగా జరుపబడెను కథసమాప్తము కాగానే శ్రీరామ పట్టాభిషేక మహోత్సవము, ఈగ్రామ ఫ్యాక్టరీలోపుర కరూపమదార్లు పరాయముచే, శ్రీ॥ శీతా రామయ్యగారి యజమాన్యమున జయప్రదముగా జరుపబడెను పట్టాభిషేక సమయమందు ఆబాల గోపాలము సుమారు ౫,౦౦౦ జనులు విచ్చేసిరి ఇతర గ్రామములనుంచి భూదాచాలా జనులు వచ్చిరి ఈ వచ్చిన యావన్మంది ప్రేక్షకులు దాసుగారిని ఆ సేక బహుమతులచే సంతోష పరచినారు ఈపట్టాభి షేకమునకు అన్నదానము పురజన సహాయముచే, మండలివారి యాజమాన్యముకింద, జరుపబడెను అన్నదానము, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ శూద్ర, ఆదిమాంధ్రులకు కూడా జరుపబడెను దాసుగారిని పురజనులు మాగాణి డ్ర చే సన్మానించి పంపిరి

ఇట్టిమహా కార్యమునకు సర్వవిధముల తోడ్పడినట్టి వ॥ మా॥ వేంకటేశులరావు పంతులుగారు జి॥ సుబ్బారావు గారు, బ్రి॥ మా॥ శీతారామశాస్త్రి గారు మా॥ బ్రి॥ చెన్నయ్యగారు వగైరాలను భగవంతుడు దీర్ఘాయు రారోగ్య ఐశ్వర్య వంతులనుగా చేయుగాక!

ఈ మండలివారికి సర్వవిధముల తోడ్పడినట్టి శ్రీ గ॥ బి॥ అయ్య, కో॥ రాములు, తోటగోవిందు, నారం వెంకన్న వగైరాలను ఈశ్వరుడు దీర్ఘాయు రారోగ్య ఐశ్వర్య వంతులనుగాచేయు గాక! అని ప్రార్థించుచున్నాము.

ఇట్లు

గణేశ మండలి పక్షమున కార్యదర్శులు గోవిందరాజుల కోశాధికారిరావుగార్లు, భండారియ్య యనమదల లింగమూర్తి.

నా సందేహములు

పురోహితులు తీర్చగలరు

(చిత్రగుప్తుడు)

బహుకాలమునుండి పౌరోహితులు హిందువుల యిండ్లలో పెండ్లిండ్లుగాని తద్దినములుగాని దేవతాపూజలుగాని చేయించుచున్నారు. చేసే చర్యలు, పూజలు, చదివే మంత్రములు వ్రతకథలు మున్నగునవి నిజముగా నమ్మదగినవేనా అను సందేహము కలుగుచుండెడిది. కావున నాకు గలిగిన సందేహములలో కొన్నింటిని మీ పత్రికా ముఖమున తెలిసికొనగోరి వ్రాయుచున్నాను. పౌరోహితులెవ్వరైనను నా సందేహ నివర్తిచేయుదురని కోరుచున్నాను.

౧. శ్రాద్ధములు చేసిన పిండములు తిలోదకములు పితృలకు చెందునా? పితృలే లోకములందుందురు? ఎట్లుందురు? ఎట్లు తిందురు ఎంతకాల మిట్లు తిందురు? తర్వాత వారి గతియేమి?

౨. మనమే పూజచేసినను మొదట గణపతిని ఆహ్వానింతుము కలశమో లేక ఒక పోకచెక్కనో పెట్టి "ఆవాహయామి" అని పౌరోహితులందురు. అన్నంతనే గణపతివచ్చునా? వచ్చిన సంగతి యెట్లుగురుతు. మరల యెట్లు పోవును.

౩. పూర్వాది కర్మలందెల్లను మంత్రములు చదువుట. ఈ మంత్రములు సంస్కృతములలో చదువుదురు. తెలుగులో లేక తురకములో చదివిన తప్పా? క్రైస్తవులు తమ మతగ్రంధములను తమ "గాయత్రిని" (Universal prayer) తమ తమ భాషలలో తర్జుమా చేసుకొని పఠించుచున్నారు. మనముకూడ అట్లేచేసిన తప్పా? పెండ్లి మంత్రాలు తద్దిన మంత్రాలు నిషేధము సూత్రము మంత్రాలు మున్నగునవన్నియు మన తెనుగులో తర్జుమాచేసి చదువుదున్న బాగుండదా?

౪. వ్రతాలుచేసిన ప్రతివ్రతాసికి వైకుంఠమో సూర్యలోకమో శివలోకమో యేదో యొకటి లభించునందురు. ఇది నిజమేనా? యెవ్వరైన చూచివచ్చినారా? పొరపాటు లేకుండ సరిగా వ్రతము చేసినవారికి ఆ యాలోకములకు పోవుమార్గములు సిద్ధముగ నున్నవికదా? అన్నివ్రతము లెవ్వరైన చెసినట్లైన మొదలే లోకము తర్వాతి యేది ఆ సిల్సిలా యెవరికైన గర్తున్నదా?

౫. ఎవరియింటిలోనైన యెవరైనపుట్టిన లేక చచ్చిన లేక సమర్తఅయిన లేక పెండ్లి అయిన లేక మొదటిదివస నత్తిగొత్తి బ్రాహ్మణులకు దక్షిణ యిచ్చి భోజనము పెట్టవలెనని చెప్పుదురు ఇయ్యకపోయిన యేమైన ప్రమాదము సంభవించునా?

౬. వ్రతపూజలలో టెంకాయకొట్టు ఆచారమున్నది. దీని క్రమప్రమాణం. వేదములలో నేమైన దీని దాఖలాలున్నవా?

జాబులు

జనాబా లెక్కలు ఆంధ్రుల కర్తవ్యము

నిజాం రాష్ట్రమందలి ఆంధ్రులకు విన్నపమేమనగా నిజాం జనాభా లెక్కలు, ఇతర విషయముల ప్రభుత్వ మందు విచారించుచు

ఇందుకు రెండు విషయములు గలవు

హిందువులలో నానాజాతు లుండుట వాస్తవమే. కావున జాతులకు మా అభిమానము వదలుకొనవలెను అట్లా యానిమ్ము ... వారందరును ... హిందువులము అనియే వ్రాయించు కొనుగాక.

భాష విషయములో చెప్పవలసినది, ఆంధ్రులందరు తమ మాతృభాషయగు తెలుగునే చెప్పుకొందురుగాక.

'ఉర్దూనా ఇంగ్లీషా?' ... తెలియుట ఈ విషయములో తమ మాతృభాషను గమనించి జవాబు ఇచ్చుట మేలని యెంచెదను

ఆంధ్రుడు

యాదవ సంఘనాయకులకు హెచ్చరిక

... జిల్లాలోని సూర్యాపేటకు తూర్పువైపు నాలుగు మైళ్ళ దూరమున ... గ్రామము ... నాడు యాదవ జాతీయులు ... సామాజికులు పిలుపుకు ... చుట్టు పదియామడ ... ఇంతలో నెట్టి ... కోరునదేమనగా ఈ యాదవ జాతి ... బ్రాహ్మణుల జాతి ... సుమారు ... పవిత్ర ... దలాయించుట ... మావాడు ... హైదరాబాదు ... యాదవ సంఘనాయకులు ... సూర్యాపేటకు హైదరాబాదు, భువనగిరి ... తమ్మపమెట్టు పంచి హెచ్చరిక ...

యామా రామ నర్సయ్య

ఈ ప్రాచీనగ్రంధ మింతవరకెన్నడును నెవ్వరును ప్రకటించలేదు.

వెలువడినది　　　కొలదిప్రతులే.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు　　తిమ్మరుసుఅల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియును

నగు

నాదెండ్ల గోపమంత్రిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు—　(౮౦)　　వెల.　(౦ ౬ ౦

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకునటులు — గోలకొండ బుక్ డిపో

సుల్తాను బజారు హైదరాబాదు

ఫెడరల్ విధానము

(మామిడిపూడి వేంకట రంగయ్యగారు ఎం. ఏ.)

3

ఇదియొక భావము మాత్రమేనా? లేక స్వదేశ సంస్థానములకును రాష్ట్రములకును గల సంబంధము ఇటుపై ఉండవలెనా? ఎట్టి సంబంధము లేక నూరు నూటయేబది సంవత్సరములనుండి కాలక్షేపము చేయుచుంటిమిగదా? ఇప్పుడొక సంబంధమును కల్పించుకొనుట ఏల? అని కొందరడుగవచ్చును. సంస్థానములను బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రములను రాజకీయవిషయములందు వేరువేరుగ నుంచుటచేత నేమి నష్టములు కలుగుచున్నవి? బ్రిటిషు ఇండియా ప్రభుత్వమువారు దేశసంరక్షణమునకై గొప్ప సైన్యము నొకదానిని ఏర్పరచి దానికై ఏటేట అరువది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుచున్నారు. ఈ సైన్యమువలన బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రములేగాక స్వదేశ సంస్థానములుకూడ రక్షింపబడుచున్నవి. కాని ఇందుకై కావలసిన ద్రవ్యమంతయు రాష్ట్రములలోని ప్రజలిచ్చుచున్నారేగాని సంస్థానాధిపతులొక కాసైన నిచ్చుటలేదు. విదేశవస్తువులపై బ్రిటిషు ఇండియా ప్రభుత్వమువారు సుంకములను విధించి కోట్లకొలది ద్రవ్యము నేటేట సంపాదించుచున్నారు. ఈ వస్తువులలో కొంత భాగము స్వదేశ సంస్థానములకు వెళ్లుచున్నను సంస్థానములనుండి వచ్చు లాభములో సంస్థానాధీశ్వరులకేమియు లభించుటలేదు. ఇట్టి కొన్ని సందర్భములందు రాష్ట్రములలోని వారికిని మరి కొన్నిటియందు సంస్థానములకును నష్టము కలుగుచున్నది. దీనికి కారణము దేశమంతయు ఒకే పరిపాలనా విధానము క్రిందలేకయుండుటయే.

ఇట్టి నష్టములు తొలగుటకును సంస్థానములను ఒక మాతృదేశములోని భాగములనియు తమకును రాష్ట్రములకును సోదరభావముతో మెలగవలయుననియు తలచునట్లు చేయుటకును దేశమునకంతకు ఒకే పరిపాలన విధానముండుటయు, ఆ విధానమున సంస్థానములను రాష్ట్రములను చేరుటయు అత్యవసరము. ఎట్టి విధానమున్న యెడల ఇట్టి సంబంధమేర్పడును? అని ఆలోచించితిమేని ఫెడరల్ విధానమొక్కటియే దీనికి తగినదని చెప్పవలసియున్నది.

స్వదేశ సంస్థానములలో నొక్కొక్కటియు ఇప్పుడు విస్తారమగు స్వాతంత్ర్యము కలిగియున్నది. అందులోని ప్రజలు ఆయా రాజులు చేయుచుండు చట్టములకు లోబడి యున్నవారేగాని సంస్థానమునకావలనుండు ప్రభుత్వమువారు చేయుచట్టములకు లోబడి యుండరు. ప్రతి సంస్థానాధీశుడును (ఏవియో కొన్ని విషయములందుతప్ప) రాజకీయములందు విశేషమగు స్వాతంత్ర్యము ననుభవించుచున్నాడు. ఇష్టమువచ్చిన పన్నులను విధించుటకును సివిల్ క్రిమినల్ చట్టములలో ఇష్టమువచ్చిన మార్పులు చేసికొనుటకును వ్యక్తులు, పత్రికలు, విద్యాసంస్థలు మొదలగు విషయములందు యథేచ్ఛగ సంచరించుటకును సంస్థానాధీశుల కిప్పుడధికారమున్నది. ఇట్టి సంస్థానములు బ్రిటిషు ఇండియా రాష్ట్రములతో కూడ మరియొక పరిపాలనమునకు లోబడవలయు ననిన ఆ పరిపాలనకు సంపూర్ణాధికారము గల, ఏకైక ప్రభుత్వముగ నుండుటకు వీలులేదు. ఎందుకొలది సంవత్సరముల నుండి స్వాతంత్ర్యమనుభవించు చుండు సంస్థానములు తమ అధికారమునంతయు కోల్పోయి ఏకైక ప్రభుత్వము క్రింద సామాన్య రాష్ట్రములుగ మారుట కంగీకరింపజాలవు. ఏవియో ప్రధానములగు దేశమునకంతకు ఆవశ్యకములగు కొన్ని విషయములందు మాత్రము తమ అధికారమును విడనాడుటకు సంస్థానాధీశులు అంగీకరింపవచ్చును. అనగా అనేక విషయములందు వారు స్వతంత్రులై యుండవలెననియే వారు కోరుచుందురు. ఇట్టి సందర్భములో దేశమంతటిపై అధికారము చెలాయించు కేంద్రప్రభుత్వము పరిమితాధికారము కలిగియుండుటయు రాష్ట్రములు స్వాతంత్ర్యము ననుభవించుచుండుటయు, "ఫెడరల్" విధానముయొక్క ముఖ్యలక్షణమని మనమిదివరకే గ్రహించియున్నాము. కావున స్వతంత్రాభిమానము కలిగినట్టియు, ప్రస్తుతము విస్తారముగ స్వతంత్రము ననుభవించుచుండునట్టియు సంస్థానాధీశులు "ఫెడరల్" ప్రభుత్వమునకు లోబడగలవారలేగాని "ఏకైక" ప్రభుత్వమునకు లోబడి తమ స్వాతంత్ర్యము నంతను పోగొట్టుకొనజాలరు.

(౩) ఫెడరల్ విధానము ప్రాముఖ్యము గాంచుటకు మరియొక కారణమున్నది. మన దేశమందలి మహమ్మదీయులలో అనేకులు ఈ విధానమువలన తమకు విస్తారమగు లాభము కలుగగలదని నమ్మియున్నారు. అందుచేత మహమ్మదీయ నాయకులందరు ఇట్టి విధానమునే తామంగీకరింతుమనియు ఇంకొకవిధమగు "ఏకైక" విధానమును తామెన్నడును సమ్మతించజాలమనియు చెప్పుచున్నారు. ఫెడరల్ విధానమువలన మహమ్మదీయులకు కలుగనుండు లాభమేమిటి?

స్వరాజ్యమనగా ప్రజాపరిపాలనము అందరికి తెలిసినదే. ప్రజాపరిపాలనమందు ఏకగ్రీవముగ ఎవ్వియు నిర్ధారణచేయుట సాధ్యముకాదు. బహుసంఖ్యాకులు (Magolity) దేనిని నిర్ణయింతురో దానికి లోబడి అందరు నడచుకొనుట యని అర్థము. మనదేశములోని ప్రజలలో హిందువులు బహుసంఖ్యాకులుగను మహమ్మదీయులల్పసంఖ్యాకులుగను ఉన్నారు. కావున కేంద్రప్రభుత్వమందును కేంద్రశాసనసభలందును హిందువుల సంఖ్యాధిక్యమగును. మహమ్మదీయుల సంఖ్య అల్పముగనుండుట తప్పదు. స్వరాజ్య స్థాపనమైన తరువాత ఇప్పటివలెనే కేంద్రప్రభుత్వము రాష్ట్రప్రభుత్వములపై సంపూర్ణాధికారము కలిగియుండిన యెడల స్వరాజ్యము అధిక సంఖ్యాకులగు హిందువుల రాజ్యమనియే చెప్పవలసి యుండును. మహమ్మదీయులందరు హిందువులకు లోబడవలసి యుండును. ఇట్టి దుస్థితినుండి తప్పించుకొనుటకు కొక ఉపాయము కలదని మహమ్మదీయుల విశ్వాసము. కేంద్రప్రభుత్వమునకు ఏవియో కొన్ని విషయములందు మాత్రము అధికారమిచ్చుటయును, తక్కిన విషయములన్నిటియందును రాష్ట్రములకు స్వతంత్రాధికారమిచ్చుటయే ఈ యుపాయము. దీనిని కనుగొనుట ఎట్లు?

మనదేశమందంతట మహమ్మదీయుల సంఖ్య అల్పమైనను బంగాళము పంజాబు సింధు రాష్ట్రములందు వారిసంఖ్య హిందువులకంటె అధికముగ నున్నది. ఈ రాష్ట్రములందు స్వరాజ్యమనిన మహమ్మదీయ రాజ్యమనియే చెప్పవలసి యుండును. ఈ రాష్ట్రములలోని ప్రభుత్వమందును శాసనసభలందును వారే బహుసంఖ్యాకులుగ నుందురు. కావున రాష్ట్రములకు స్వాతంత్ర్యమున్న యెడల ఈ మూడు రాష్ట్రములందును మహమ్మదీయులు అస్వాతంత్ర్యమనుభవింపరు. వారిని దేశమునంతను పాలించు కేంద్రప్రభుత్వమునందెన్నడు బహుసంఖ్యాకులగుట సంభవించక పోయినను కొన్ని రాష్ట్రములందైనను తమ యధికారము ప్రాప్తింపజేసికొనుటకు వారు ఆపేక్షపడుచున్నారు. వారు ఆపేక్షించునట్లు కాగలయెడల రాష్ట్రములకు స్వాతంత్ర్యముండవలెను. అటుగాక ఇప్పటివలె రాష్ట్రములు కేంద్రప్రభుత్వమునకు లోబడియున్న యెడల బంగాళము పంజాబులోనగు రాష్ట్రములు తక్కిన రాష్ట్రములవలె హిందూబాహుళ్యముగల కేంద్రప్రభుత్వమునకు లోబడియుండుటయు, ఈ రాష్ట్రములందు వారు బహుసంఖ్యాకులగుటచే వారాశించు లాభము నొందక పోవుటయు సంభవించును. ఈ కారణముచేత మహమ్మదీయులనేకులు రాష్ట్ర స్వాతంత్ర్యము ముఖ్యాంశముగ గల ఫెడరల్ విధానమును కోరుచున్నారు.

పైన పేర్కొనిన మూడు కారణములచేత "ఫెడరల్" విధానమిప్పుడెంతో ప్రాముఖ్యము గాంచి రౌండుటేబిల్ కాన్ఫరెన్సులోని చర్చలన్నిటిలో అగ్రస్థానమును వహించినది. ప్రజాపరిపాలనము కేంద్రము (Cenrre) న స్థాపించుటకు వీలులేదని విశ్వసించువారును, స్వదేశ సంస్థానాధీశులును, మహమ్మదీయులును ఈ విధానమందెక్కువ యుత్సాహమును కనబరచుచున్నారు. ఇట్టి విధానమును ఆచరణలో నుంచుటయందు వచ్చెడి కష్టములు ఏవి? వాని నెట్లు తొలగించుటకు ఎట్టి మార్గములు గలవో మనము విమర్శింపవలసియున్నది. (భారతి)

గుజరాతులో పన్నుల నిరాకరణోద్యమము

బార్డోలీ ముసల్మానుల శ్రద్ధ

మౌలానా మహమ్మదుగారు వచ్చి పోయిన తరువాత బార్డోలీ మహమ్మదీయులు ఉద్యమములో హెచ్చుశ్రద్ధ గైకొనుచున్నారు. దీనికి ఫలితముగా మౌలానాగారుపన్యసించిన సభలో పాల్గొనిన నలుగురు మహమ్మదీయ ప్రముఖులు అరెస్టుచేయబడిరి వీరిలో ఇద్దరు తమాషణకోరనట్లు చేయబడిరి తక్కిన యిద్దరు అహమ్మద్ మహమ్మద్‌లానేనియాంగారు అబ్దులు ఇబ్రాహీంగారు బార్డోలి తాలూకాలో పలుకుబడిగల రైతులు గొప్ప మౌలానాలు. అబ్దుల్ ఇబ్రాహీం అనువారు అంజుమనె ఇస్లామ్ సంఘమునకు కార్యదర్శి కూడాను వీరిద్దరు రాజద్రోహకరమగు ఫత్వాలను వచిపెట్టిరని చార్జి పెట్టబడెను మీరు సహాయ నిరాకరణ వాదులాయని యడుగగా ఖద్దరు తప్ప మరియన్యము మేమెరుగమని వారు బదులు చెప్పిరి

జలాల్‌పూరు తాలూకాలో పన్నుల వసూళ్లు

జలాల్‌పూరు తాలూకాలో 92 గ్రామములును, 63000 ప్రజలును కలరు ఈ తాలూకాలో కాంగ్రెస్ ఉద్యమము చాల ఉధృతముగా నుండెను ప్రభుత్వమువారు శిస్తు వసూలుచేయ మొదలుపెట్టిరి పన్నులివ్వనివారి భూములను జప్తు కూడ చేయుచున్నారు అంబాడా గ్రామములో రు 500 మాత్రమే వసూలైనది ఉగత్, సిసోద్రా గ్రామములలో గ్రామమునకు రు 200 చొ॥ వసూలైనది ఇంతవరకు జప్తుల మూలకముగా తాలూకాలో రు 2000 వసూలైనది

తాలూకారైతులు పైరులను కోసుకొని పోకుండ ప్రభుత్వమువారు చర్యగైకొనవలసి వచ్చెను కాని యిందువలన చాలపోలీసులు కావలసివచ్చుటచేత యీపద్ధతిని వారుమానుకొని కిచనరు పోలీసులను పెద్దగ్రామముల నుండి సిసోద్రా సాతెమ్, తారసాడీ, సారాపూరు, పార్డీ మున్నగు చోటిలో సిపోలీసులు కాపలాపెట్టిరి తక్కిన గ్రామములలో చాలావరకు పైరులు తీసుకొని పోబడినవి

చౌరాయాసీ తాలూకా

చౌరాయాసీ తాలూకాలో ప్రభుత్వోద్యోగీయులు యిదివరకే పన్నులవసూలు ప్రారంభించిరి 10 తారీఖున తలాటీయు, పోలీసు జమేదారును పాల్ అను గ్రామమునకువెళ్లి ప్రజలను పన్ను నివ్వుమని కోరిరి గ్రామస్తులు నిరాకరింపగా ఉద్యోగీయులు వారిని భయపెట్టి పోలీసు వశమున నుంచుకొని కొంతకాలము తరువాత షరతు లేమియు లేకనే విడుదలచేసిరి

బోర్సదు తాలూకాలో అరెస్టులు

రాస్, బోచాసేస్, డభాసీ మున్నగు గ్రామములనుండి 20 మంది సత్యాగ్రహులు పన్నులివ్వవద్దని బోధించుటకుగాను చికోద్రాగ్రామమునకు బోయిరి 19 తారీఖున చికోడాలో 19 మంది అరెస్టుచేయబడిరి 12 జండాలు, 40 పరుపులు దుప్పట్లు మున్నగునవి జప్తుచేయబడెను.

రాజకీయ నాయకుల విడుదల తప్పదమేగాను

నేటివరకు స్వాతంత్ర్యము పొందిన కాంగ్రెసు ప్రముఖులు

మహాత్ముడు సోమవారమునాటిరాత్రి ౧౧ గంటలకు ఎరవాడ చెరసాలనుండి విడుదల చేయబడెను

"నేను జైలునుండి నిష్కల్మష హృదయముతోడను, ఉదారాశయములతోడను, వెలుపలకు వచ్చియున్నాడను" అని గాంధిజి నుడివి[illegible]

పండిత మోతీలాలుగారి అనారోగ్యము

మహాత్మాగాంధీగారు ఎరవాడ చెరసాలనుండి సోమవారము (౨౬ జనవరి) నాటి సాయంత్రము ౧౧ గంటలకు విడుదల చేయబడిరి అనాగత[illegible] నుండియే పత్రికాప్రతినిధులను ఛాయాకర్షకులు గాంధీగారి విడుదల చూచుటకు ఎరవాడ చెరసాల [illegible] కనిపెట్టుకొని యుండిరి సాయంత్రము వరకును విడుదల [illegible] పోవుటచే కొంతకలవరము [illegible] పదకొండు గంటల మధ్యలో [illegible] విపరీత [illegible]

విడుదల సమయమునందే మోసము

పదకొండు గంటలకుముందే గాంధీగారు [illegible] కట్టుకొని చలికి శాలువ [illegible] ప్రయాణ సన్నద్ధులైరి పదకొండు గంటలు కొట్టగానే గాంధీగారిని ఒక పెద్ద మోటారులో కూర్చుండబెట్టి [illegible] స్థలమునుండి తీసుకొని పోయిరి వీరి వెనుకనే [illegible] కారులో [illegible] తీసికొని వెళ్లిరి

మహాత్ముని సందేశము

[illegible] సంచరించెను [illegible] ప్రతినిధి [illegible] సందర్శించెను అతనితో దేశీయులకు [illegible] సందేశము [illegible]

"నేను జేలునుండి ఎట్టి కల్మషము[illegible], కుటిలమును లేకుండ ఉదారాశయములతో వెలుపలికి వచ్చియున్నాడను, [illegible]వునసే ప్రధాన మంత్రిగారి ప్రకటన [illegible] ప్రతినిధులు వచ్చిన[illegible] వారితో నీవిషయమును సంభాషించెదను"

[illegible] ప్రధానమంత్రి ప్రకటనపై మీ అభిప్రాయ మేమని ప్రశ్నించ [illegible] ప్రకటన [illegible] నా అభిప్రాయము [illegible] గాంధీగారు నుడివిరి

[illegible]

[illegible] తెలియదని [illegible] నుడివిరి

[illegible]

[illegible]

వివిధప్రశ్నలు

[illegible] మరల [illegible] ప్రతినిధి [illegible] మహాత్మునకును [illegible] ప్రశ్నోత్తరములు జరిగెను.

ప్ర॥ [illegible] రాజకీయ [illegible] విడుదలపైన మీ [illegible]

[illegible] సంతోషింపజాలను,

ప్రతినిధి ఒక వేళ ప్రభుత్వమువారు ఈ విషయమున మీకోర్కెను నెరవేర్చకున్నచో మీరేమి చేసెదరు?

మహాత్ముడు నేనేవిధానమునుగూడ నిర్ణయింపక పోవుటచే నేనేమియు చెప్పజాలను

ప్రతినిధి మీరు మరల స్వాతంత్ర్యమును పొందుటచే సంతోషించుచున్నారా?

మహాత్ముడు [illegible] నాకు తెలియదు

విచిత్రప్రశ్న

తనుపరి మహాత్ముడు జేలులో ఉద్యోగులు తనతో మంచి ప్రవర్తనను కలిగియుండిరని వారిని అభినందించెను ఇంతలో ప్రతినిధి మీరు మరల జేలుకు వెళ్లెదమని నమ్ముచున్నారా? మహాత్ముడు సందేహాస్పదముగా [illegible] మిచ్చెను.

[illegible] దేశమునకు [illegible] తాము నిర్విచారముగా [illegible] వచ్చినామని నును తాము దేశముయొక్క సర్వసమస్యలను విచారించుటకు [illegible] యున్నారని [illegible] తెలిపిరి

గాంధిజీ అభిప్రాయము

గాంధీగారు [illegible] పూర్వపు పమనోకండు [illegible] సారాంశమును ఆసోసియేటెడ్ ప్రెసు ప్రతినిధితో నిట్లు చెప్పిరి –

[illegible] నిస్సందేహముగా [illegible] చెప్పవచ్చును [illegible] ప్రజాసామాన్యము తన [illegible] నియోగము [illegible] కోట్ల మానవులకు అధికారము [illegible] ఉప్పు [illegible] పై దండెత్తుట [illegible] సత్యాగ్రహము [illegible] విచారణ [illegible] ప్రధాన మంత్రి [illegible] కాంగ్రెసు [illegible] విదేశ [illegible] దేశము [illegible] పరిస్థితులు [illegible] స్వాతంత్ర్యము యొక్క [illegible] మానవ భావముతో [illegible] చేర్చుచుందును

౧౯౩౦ సం॥ జనవరి ౧వ తేదిన భారత కాంగ్రెసు సంఘ సభ్యులుగా నున్నవారిపేర్లు

పండిత జవాహరలాలు నెహ్రూగారు, గాంధిగారు, జె ఎం సేనుగుప్తగారు, సేటుజమునాలాలు బజాజుగారు, సర్దారు వల్లభభాయి పటేలుగారు, బాబు రాజేంద్రప్రసాదు బాబు శ్రీ ప్రకాశగారు డాక్టరు సయ్యదు మహమ్మదుగారు, సి రాజగోపాలాచారిగారు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, పండిత మోతీలాలు నెహ్రూగారు సర్దారు శార్దూలసింగుగారు, జయరాందాసు దౌలతురాంగారు [illegible] డాక్టరు అన్సారీగారు, [illegible] డాక్టరు [illegible] పండిత గోవిందవల్లభ పంతు [illegible] శ్రీమతి సేనుగుప్తగారు, శ్రీమతి కమలా నెహ్రూగారు, [illegible] లాలా [illegible] శ్రీమతి [illegible] [illegible] రాజారావుగారు, [illegible]

([illegible] ముద్రింపబడిన [illegible] విడుదలచేయ [illegible])

జవాహర్లాలుగారి విడుదల

[illegible]

ఇతర నాయకుల విడుదల

[illegible]

గా[illegible] బొంబాయిలో

[illegible]

ఇప్పుడే చేరిన వార్తలు

[illegible] గాయములు

[illegible]

[illegible] వ్యాసము

[illegible]

గోలకొండపత్రిక
ప్రమాదూతనామసంవత్సర మాఘ శు॥ ౯
బుధవారము

శాంతిస్థాపనలు

"Our fight has for its object friendship with the whole world. Non-Violence has come amongst men and it will stay It is the har-binger of the peace of the world"

M. K. G.

శ్రీ ... కాంగ్రెసు వర్కింగు కమిటి సభ్యు లందరిని ... విడుదల గావించుటకును, క్రిమినలు లావ ... వర్కింగు కమిటిపై గల ... ప్రతినిధి చేసిన ... లండను ... పిల్లు నిషేధము సమర్థమును ... మహాత్మాగాంధీ ... ఇట్టి నాయకులగు గాంధ్యాల వద్మాభి ... రాజ్యాంగ విధానమైన ను ... పైన నను తెమయను ... చనలు నాలోచి చనది యేమని సూచించ గలరు? ఏదేని అభిప్రాయముగ్గను వచ్చుటకు వర్కింగు కమిటి సమాలోచనలు జరుపవలసి యుండును కదా. కనుక వర్కింగు తమ పత్రికటనయందు సత్యాగ్రహోద్యమము విరమించుటకు రాజకీయ ఖైదీల విడుదలకు వీలుపడదని సూచించిననదీర్ఘ దర్శులగు ఇర్వింగ ప్రభువుగారు కాంగ్రెసునాయకుల విడుద లగావించుటకై పూనుకొనిరి. కాని నాటి కాంగ్రెసు వర్కింగు కమిటి సభ్యులను విడచుటచేతను, వర్కింగు కమిటీ అభిప్రాయ సంఘము ... ప్రకటించుటచేతను భారత దేశములోని ప్రజలెల్లరి అభిప్రాయము తెలిసి కొనుటకు వీలుపడదు. వర్కింగు కమిటియు ఇట్టముఖ్యవిషయము గూర్చి రాష్ట్రీయ సంఘముల అభిప్రాయము నెరిగి కొననిది యెట్టినిర్ణయము చేయ జాలదు. కనుక యీ సమయమున రాష్ట్రీయ నాయకులను విడుదల చేయుటయును, కాంగ్రెసు సభ లన్నియు ... యవసరమై యున్నది.

రాష్ట్రప్రతినిధి ప్రకటన వెలువడిన నాటనుండిభా ... మహాత్మునిని బంధవిముక్తునిగా జూచుటకేదురుచూచుచుండిరి. మొన్న రాత్రి వారు ... ప్రజాసుపతి ... నగరమున ముంచెను. వారి నిర్బంధ ... ఆతురతచెందుచున్న ప్రజలకు వారిట్లు ప దే శ మొసగిరి:

భార్య గయ్యాళి యగుచో

మీాగడ, తేనె, ద్రాక్షపండ్లు నొసగుడు

ప్రపంచముయొక్క భావిదశ వంటమనిషిపై నాధారపడి యున్నది!

గయ్యాళి భార్యకు మూడు నెలల పాటు మీాగడ, తేనె, యెండు ద్రాక్షపండ్లు ... యాహారమును మాత్ర మొసగినచో, ... పతివ్రతలగుదు రనియు, చండశాసనులగు భర్తలచే నపుడప్పుడుపవాసము జేయించి, ... మొక్కజొన్నలు, పాలు మున్నగు వస్తువు ... వారికి ... యాహారము నొసంగినచో వారికి రోగ ముకుదురు గనియు, జోషియా ఓల్డు ఫీల్డుగారు లండనులో ... బలికిరి. అంతేయు మన యాహారమును ... నాధార పడియున్న దనియు, కావున, ప్రపంచముయొక్క భావిదశ ... వంటమనిషిపై వనే నాధారపడి యున్నదనియు, ... చేరు వరకు ... వృద్ధాప్యమును ... తెలియకున్న ... వీరువాదించిరి.

"నేను ... భారత ... తోను, ... ప్రధానమంత్రి గారి ... నిమిత్తమై చెప్పించెను."

... ప్రకారము ప్రధాన మంత్రిగారి ఉపన్యాసము ... అభిప్రాయమును వెల్లడించుటకు వీలుండనిని ... కార్యక్రమమును గూర్చి యు ఇంకను ఆలోచించలేదనియు, ఎచ్చటికి పోయెదమో ... చెప్పజాలమనియు వాకృచ్చిరి. అయినను వీరు సూరతునం దుండెదరని యూహింపబడుచున్నది. సత్యాగ్రహోద్యమ వలన శిక్షింపబడిన వారినందరిని విడుదల చేయవలయునని వీరుకోరుచున్నారు తోడిసోదరసోదరీమణులు జైలునందు మగ్గుచుండ వీరికి సంతోషమెట్లుండును?

మహాత్ముడు భారతదేశమందే ... శాంతి నెలకొల్ప బడవలయునని యపేక్షించు ... ఇతరులను నొప్పించుటకై కాని ద్వేషించుటకై కాని, అభిలషించువాడు కాడు. ... యాయన ... సత్యాగ్రహము ... యుపేక్షించునది ముఖ్యముగ ఆర్థిక స్వాతంత్ర్యము ... అధికారము లవణ సత్యాగ్రహము ... తన యుద్దేశములను రాజప్రతినిధికి తెలుపుచుండునో ... అవి పరిపూర్తి యగుచో బ్రిటీషు ప్రభుత్వమునిర్ణయించుచున్న రాజ్యాంగవిధానముపై ... తలంచుటకు ... శాస్త్రి గారలు లండను నగరమునుండి ... కొని వచ్చెదరో, దానిని కాంగ్రెసువారు స్వీకరించెదరో లేదో ముందుకాని తెలియగలదు.

స్థానిక వార్తలు

నియామకములు

ప్రధాన మంత్రులు దిగువ యుద్యోగుల నియామకము లు మార్పులు నొనరించుటకై ... కొసగిరి —

(౧) మౌల్వీ ... పా॥ ఎచ్. సి. ఎస్. ... నిజామబాదు ... డివిజను ...

౨ ... డివిజను ... మౌల్వీ అబ్దుల్ ... సా॥ ... డివిజను ...

౩ ... తాత్కాలిక డివిజను ... మౌల్వీ ... సా॥ ...

౪ వరంగల్ ... వరంగల్లు ...

౫ ... సా॥ ఎచ్. సి. ఎస్. ...

మౌల్వీ ... సా॥ ...

...

గ్రంధనిషేధము

... గ్రంధములు ... నిషేధించిరి.

౧. ... భారత ... శాంతి ... ప్రచురణ ...

౨. ...

౩. ...

౪. ... (...)

౫. ... సంస్థాను, రాజు ... గ్రంధ ...

పొత్తుదల

... మదరాసులకు ...

రాషా అధికారులు

... డివిజను ఆఫీసరులకు ... విచారణాధికారము ...

౧. ... డివిజను ఆఫీసరులకు ...

౨. ...

౩. ... సా॥

౪	...	...	... సా॥
౫	...	...	... సా॥
౬	...	...	...

... డివిజను ... అధికారము ...

నిరసనములు

... ప్రతిపత్తికలుగు ... కార్యక్రమము ... మౌల్వీ ... సా॥ ... ఇండియా ...

సత్యాగ్రహవార్తలు

కఠిన శిక్ష

[illegible] మాడు కాంగ్రెసు సంఘముల పత్యులకు గుంటూరు సబు మేజస్ట్రేటుగారిచే [illegible] నెలలు కఠినశిక్షయు, రూ [illegible] జరిమానాయు యివ్వనిచో ఒకనెల శైక్షణిక విధింప [illegible]డెను

జమ్నాదాసు గారికి శిక్ష

[illegible] దినమున ఆజాదు మైదానమునందు [illegible] ఉపన్యాసము [illegible] జమ్నాదాసు ద్వారకదాసుగారికి [illegible] సెక్షను క్రింద [illegible] విధింపబడెను [illegible] జమ్నాదాసుగారిపై [illegible] సెక్షను [illegible] (౧) (౨) క్రింద కూడ కేసులు [illegible]

"రాజకీయ నిర్బంధితులను విడుదల జేయుడు"

[illegible] నిర్బంధితుల [illegible] విడుదల జేసినపుడు [illegible] ప్రథానామాత్యు [illegible]

పత్రికా శాసనము

[illegible] ప్రకారము [illegible]

లారీ ప్రమాదము

[illegible] నగరములో [illegible] కాంగ్రెసు [illegible] పికెటింగు చేయుచున్న [illegible] పోలీసువా [illegible] మూలగు యీ పదకలను [illegible] కొనుచున్నారు"

జుర్మానాల వసూలు. అరెస్టులు

[illegible] జరిమానాలు వసూలు చేయుచుండె [illegible] రూపాయలు [illegible] మోతీలాల్ [illegible] రూపాయలు జరిమానా వసూలు చేయుచుండె [illegible]

[illegible] మంది సత్యాగ్రహసోల్జరుములో [illegible] మంది [illegible] వసూలుచేయుచునని ఒక మేజస్ట్రేటు చెప్పిన [illegible] అసమ్మతి తెలుపుచు [illegible] విధింపబడెననియు, లేదా [illegible] నెలల విడిపైన [illegible] అభ్యాసపడెననియు తెలియుచున్నది

స్వాతంత్ర్య దినోత్సవము

[illegible] సంవత్సరము [illegible]౨౬వ తేదినాటి స్వాతంత్ర్య [illegible] ప్రకారము ౨౬ వ తేదినాడు అన్నిచోట్లను స్వాతంత్ర్యో[illegible] దినము [illegible] ఈ దినోత్సవము జరిపించుటకు [illegible] సత్యాగ్రహసోల్జర్లు [illegible] యింతేకాక [illegible] జరిగెను [illegible]

వివిధవార్తలు

మహమ్మదాలీగారి అంత్యక్రియలు

శ్రీ శ్రీ మౌలానా మహమ్మదాలీగారి శవము జెరూసలేమునకు తీసికొని పోబడెను. శవము తీసికొనిపోవుచుండగా [illegible] ప్రజలు [illegible] గుమికూడి [illegible] జెరూసలేములో సమాధిచేయుట [illegible] మౌలానా షౌకతాలీగారు ప్రకటించిరి

[illegible] సమాధిచేయుచుండెను

సంస్థాన ప్రజల హక్కులు

సంస్థాన ప్రజలపక్షమున పంపిన తంతివార్త.

సంస్థానములలో కూడ ఎన్నికల విధానము, సత్పరిపాలనము ఉండవలయును.

సంస్థానప్రజల పక్షమున [illegible] ఖాయా [illegible]గారు దివాన్ బహదురు మోచర్ల రామచంద్రరావు శ్రీనివాసశాస్త్రిగారలకు యీక్రిందివి [illegible]

పండిత మోతీలాల్ నెహ్రూగారు



వీరిప్పుడు [illegible] నారోగ్యస్థితిలో [illegible]న్నారు

విశ్వవిద్యాలయ మహాసభ

[illegible] తేదినాడు కాశీ హిందూ విశ్వవిద్యాలయ పట్టప్రదాన మహాసభ జరిగెను. [illegible] సభకరు [illegible] ఉపాధ్యక్షులగు పండిత మదనమోహన మాలవ్యాగారు పట్టభద్రులకు పట్టములొసగిరి. వీరిలో స్త్రీలు కూడ కలరు. పరీక్షలందు [illegible] పండిత మాలవ్యాగారు [illegible] విద్యార్థులు [illegible] భార[illegible] [illegible] స్వాతంత్ర్యమును [illegible] విశ్వవిద్యాలయ [illegible] వచించిరి.

గద్వాల మహారాణి

[illegible] తేదినాడు [illegible] శ్రీ రాణి గారు [illegible] సమర్పించెదరట [illegible]

[illegible] నెహ్రూగారు

[illegible] పండిత మోతీలాల్ నెహ్రూగారు [illegible] ఆరోగ్యములో [illegible] కలుగ [illegible] పండితుగారు సుస్థితిలో [illegible]యున్నారు.

[illegible] తంతివార్త నిచ్చిరి. [illegible] పంజాబు ప్రజాసభ [illegible] హైదరాబాదు సంస్థానప్రజల పక్షమున [illegible] వేంద్రశర్మగారును, మధ్య ఇండియా సంస్థాన ప్రజలపక్షమున చంద్ర[illegible]గారును, [illegible] ప్రజలపక్షమున నారాయణ [illegible]గారును యీతంతివర్త నిచ్చుట లో చేరిరి. తంతి యిట్లున్నది —

సంస్థానప్రజల ముఖ్య హక్కులను రక్షింపవలెనని అఖిల భారత ఫెడరేషన్ యొక్కయు సంస్థాన ప్రజలకు సమ్మతము కావలెనని [illegible] సంస్థానముల పక్షమున [illegible]కు తెలియజేయుటకు అధికారము పొందియున్నాము. భారతదేశములోని యితర రాష్ట్రములవలె సంస్థానములలోగూడ యేదో ఎన్నిక విధానము మంచి పరిపాలనా విధానము నుండవలెను. లేకపోయినచో ఫెడరేషన్ గొప్ప బూటకముగనే [illegible] హక్కులను గమనించిన సంస్థాన ప్రజలు [illegible] హక్కులకై పోరాటము సలిపెదరు. [illegible] విధానములో బ్రిటిషు ఇండియా పౌరులహక్కులను, సంస్థానప్రజల హక్కులను స్పష్టముగా నిర్వచింపబడుట అత్యవసరము.

లాహోరు పట్టప్రదానోత్సవ దురంతపు కేసు

దౌర్జన్యరహిత పద్ధతుల మూలముగ స్వాతంత్ర్యము సంపాదించుట అసంభవమా?

లాహోరు విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభాసందర్భమున పంజాబు గవర్నరుమీద రివాల్వరును ప్రేల్చియుండినట్టి కిషన్ హరిజను ముద్దాయిపై ఆరోపింపబడిన నేరము సెషను జడ్జీయెదుట విచారణ జరుగుచున్నది. ముద్దాయి సెషన్సు కోర్టులో వాఙ్మూలము నిట్లుచెప్పెను—

నేను మేజస్ట్రేటు ఎదుట నెన్నడును నానేరము ఒప్పుకొనుచు వాఙ్మూలమిచ్చియుండలేదు. పోలీసు వారి దుడుకో కావలెనని కోరినాచేత తెల్ల కాగిదములమీద సంతకములు చేయించి కొంపోయిరి. ఆతెల్ల కాగితములను వారేమిచేసిరో నాకు తెలియదు నేను గవర్నరు గారిని చంపవలెనని ఎన్నడును ఉద్దేశించలేదు. గవర్నరు గారిని గాయపరచవలెనని ఉద్దేశించి తుపాకి ప్రేల్చితిని నన్ను పోలీసు అధికారులు పట్టుకొనవచ్చినప్పుడు ఆత్మసంరక్షణార్థము రివాల్వరు ప్రేలితిని. దౌర్జన్యరహిత పద్ధతుల మూలముగ దేశ స్వాతంత్ర్యమును సాధించుట అసంభవమైన విషయమనియు గవర్నమెంటు నిరంకుశ విధానమువల్ల ఇట్టి దౌర్జన్యరహిత పద్ధతి జయప్రదము కాజాలదనియు నేను నమ్మితిని. వేలకొలది భారతీయులు స్త్రీలు, పురుషులు, పిల్లలు లాఠీలతో కొట్టబడి హింసింపబడుట నే చూచి దౌర్జన్య పద్ధతులు నిష్ఫలమని ఎంచితిని చర్చిల్ గారి ఉపన్యాసము చదివిన పిమ్మట ఆంగ్లేయులు భారత దేశమునకు స్వాతంత్ర్యమొసంగజాలరని నిశ్చయించుకొంటిని. కాబట్టి ప్రపంచములో అన్ని దేశములవారి దృష్టిని ఆకర్షించవలెననొకటి చేసినయెడల ఈ దేశము యొక్క దుస్థితినిగూర్చి అన్ని జాతులవారును ఆలోచింపగలరనియూహించితిని నేను నాయొక్క సంకల్పమునుగూర్చి యితరు లెవరికి తెలియజేయలేదు. నాకు యీపనిలో సహాయపడినవారెవరును లేరు. పోలీసువారు నన్ను హింసించిరి

ఇర్విన్ బెన్నుల ప్రశంస

సర్. సి. పి. రామస్వామయ్యరు గారి సిఫారసు

నాయకుల విడుదలనుగూర్చి సర్ సి. పి. రామస్వామయ్యరుగారు క్రిందివిధముగ తెలియజేసిరి.

“కాంగ్రెసుకార్యనిర్వాహక వర్గసభ్యులను విడుదలచేయుటచే ఇర్విన్ ప్రభువును, బెన్నుదొరయును చాలముఖ్యమైన కార్యమును నిర్వహించినవారగుచున్నారు. ఎట్టిషరతులును లేకుండ వదలివేయుట వారి రాజకీయ పరిజ్ఞానమును మరింత స్పష్టపరచుచున్నది. క్రొత్త రాజ్యాంగ విధానము నేర్పరచుటకు ముందు దేశములో శాంతి నెలకొల్పుట ముఖ్యావసరము. రౌండుటేబిల్ సభలో బ్రిటిషు సభ్యులును, భారతీయ సభ్యులునుగూడ చాలగట్టిగా చెప్పియుండిరి. వైస్రాయిగారును, బెన్నుగారునుగూడ రాజకీయ ఖైదీలనందరిని విడుదలచేయుటనుగూర్చి యాలోచించుచున్నారనియు, శీఘ్రముగా విడుదలచేసెదరనియు నా నమ్మకము. రాజ్యాంగ విధానమునకు సంబంధించిన వివరములను గూర్చి చర్చించుటలోనే కాక అతిముఖ్యమైన అల్పసంఖ్యాకుల సమస్యను నిర్ణయించు విషయమునకూడ కాంగ్రెసువారి సహాయము మిక్కిలి యావశ్యకము. ఇంకను మి, గాంధీ మున్నగు కాంగ్రెసునాయకులు శాసనోల్లంఘనమును నిలిపి రాజ్యాంగ విధానమును నిర్మించుట కవసరమైన రాయబారములలోనికి దిగవలెనని నేను కోరుచున్నాను. శ్రీమతి సరోజనీదేవిగారు మున్నగువారు కార్యనిర్వాహక వర్గములో సభ్యురాలుగ నుండకపోయినను వారినిగూడ వదలిపెట్టవలెనని నేను కోరెదను ఎందుకనగా, ఆమెకు మహాత్మునియుల్లో చాలా పలుకుబడి కలదు.”

భారతీయులకు—

మాతృదేశ సుపుత్రులకు

భారత దేశపు గొప్ప కన్యారత్నములలో ప్రతినిధులై ఒకవరుసలో సెంచుట వారి వందమూపాయిలు సంపాదించుట కష్టమైన పనికాదు. అనుభవముకూడ అవసరము లేదు. పూర్తి కాలము ... సమయమును పనిచేయువారు నిజాం రాష్ట్రములో నే ... ప్రసిద్ధపుడు ... ఆకాశ ... జనవరి ౧౫ వ తేదిలోపల ... పోస్టాఫీసు c/o ఎం మిరాన్ ... ఉదయము ... పనిచేయువారు ... లేక నాయత్రము ౨ నుండి ౫ గంటలవరకు స్వయముగా వచ్చి కలిసికొనవచ్చును. జనవరి ౧౫ వ తేదిలోపుగా పైవారికి c/o పోస్టుమాస్టరు, ఇంపీరియల్ పోస్టు ఆఫీసు, సికింద్రాబాదు, అని వ్రాయవలెను.



భీమాచేయించుట ఓ నాహిత ప్రవము.

మీ బిడ్డలకు ... మీ కుమార్తె వివాహము ... పిల్లలకు విద్య ... వృద్ధాప్యమున మీకు ... భార్యకు ... ఉండును.

THE PRUDENTIAL

—OF ENGLAND—

ప్రుడెన్షియల్

బ్రిటిషు సామ్రాజ్యములో పెద్ద భీమాకంపెనీ

... లక్ష పాలసీదారులు గలది

వివరములకు దీనిని ...

V 11

To The Prudential Assurance Co., Ltd.,
Clive Buildings, CALCUTTA.

Please send me particulars of an Endowment Assurance, with/without profits for .... years for Rs ....

My age next birthday will be .... years

Name ....

Address ....

PLEASE WRITE IN BLOCK LETTERS.

పాలు

(కోటమర్తి నాగేశ్వర శర్మగారు)

(౩వ సంచిక తరువాయి)

నల్లయావుపాలు

పాలలో ఆవుపాలెంత శ్రేష్ఠమో ఆయావులలో నల్లయావుపాలు శ్రేష్ఠము. అవును కొందరు నల్లదానిని వారు కపిలయందురు. మిక్కిలి శ్రేష్ఠమైనను నల్లదానిని కొనుట సమంజసము కాదు. క్రియావులు దీనికి తుల్యముగా భావింపబడుచున్నవి. ఈ పాలు సమస్తవ్యాధుల నివారించును. గాలి మార్పుదలచే (Change of weather) కలుగు వ్యాధులయందీ క్షీరము బహూపయోగకరముగనుండు.

ఎఱ్ఱనియావుపాలు

నల్లయావు తరువాత దీనిపాలు మంచివి. కొంచెమించుమించుగ దీనియందుకూడ నల్లయావుపాలలోని గుణము విశేషముగ నున్నదని ఆయుర్వేదజ్ఞులభిప్రాయమిచ్చు చున్నారు.

తెల్లనియావు పాలు

ఈ పాలు శరీరమును స్థూలమొనరించు గుణము అవి ఇతరములకంటె ఎక్కువ. తదితర గుణములన్నియు సుమారే కాని ఈపాలు స్థూలకాయులకుపయోగించుటమంచిది కాదు.

కలగలపు రంగులు (Mixed colours)

కలగలపు అనగా కొన్నియావులు వేర్వేరు రంగులు కలిగియుండును. ఎఱుపు, తెలుపుగాని, తెలుపు నలుపుగాని మరికొన్నిగాని కలిసియుండును. ఇట్టియావుల పాలయందొక ప్రత్యేక గుణ విశేషము లేకున్నను సాధారణముగ ఆరోగ్యప్రదములగుటచే సందియము లేదు. ... విశేషముగ నుపయోగించదగిన పాలని తలంచరాదు.

విశేషాంశములు

అప్పుడే ఈనినయావుపాలారోగ్యప్రదములు కావు. అవి ... పదునైదు దినములైనను వాటిని మనము త్రాగరాదు. ఆ పాలయందు విషపదార్థములు (Poisonous ...ds) కలిసియుండును. ఆ కారణముననే లేగదూడ పాలు ... కొద్దిగ విరిగిపోవును. అట్టి విరుగుడుపాలు ... అనారోగ్యము. మనలో చాలమందికి జున్నుగ వీటిని తయారుచేసి చక్కెరనో బెల్లమోచేర్చి తిను ... పిల్లలకు తినిపించుటయు ననుదురభ్యాసము కలదు. ... యభ్యాసము తమ శరీరారోగ్యమునకు భంగకరమని తెలుగుట ముఖ్యకర్తవ్యము. కేవలమావుపాలు మాత్రమే కాదు. ఇతరజంతువుల పాలుకూడ కనీసము పదిపదునైదు దినములు త్రాగకూడదు. ఈ విషయమాయుర్వేద వైద్యగ్రంథములయందు విశేషముగ కలదు. అవుగాని గేదెగాని ఈనిన తరువాత దూడ చనిపోయినచో నా జంతువుల పాలు ... దినములు త్రాగకూడదు. విలవలే మనవలె నా జంతువులు కూడ తమ బిడ్డల గోల్పోయినపుడు మిక్కిలి పరితపించును. ఇట్టి దుఃఖకాలమున దానిపాలు సాధారణముగ ఆరోగ్యములకుగూడ కలదు.

ఒక జంతువు నిరంతరాగక మేతతినకున్న పుడాజంతువు వ్యాధిగ్రస్తమనుట కెట్టి సందియము లేదు. అనుటయట్టి సమయమున నా జంతువుల పాలు తెత్తిగ త్రాగకూడదు. అట్టి పాలు త్రాగినచో నేదేని యొక వ్యాధిరాక మానదు. దీనిని విశేషముగ గమనింపవలెను. సాధారణముగ పశువ్యాధులు ప్రబలియున్న సమయమున మనము పాలు త్రాగుటయందు విశేషజాగరూకతతో నుండవలెను. స్వంతపశువులున్నవారు స్వయముగ పాలను సేకరించుకొనగలుగువారును తప్పతది ... రుణములయందు పాలను త్రాగకుండుటారోగ్యకరము. జోపాయముగను ఒక పాడిగొడ్డు ఈనిన దినము మొదలుకొని ... దినముల కాపాలు రుచిమారిపోవుటయుఅం... పూర్వమిచ్చు వాటికన్న తగ్గుటయు సంభవించును. అ ... దినంబు వనమా పాలను కానిపెయుట శ్రేయము. అంతే ... కొని పాలిచ్చుచున్నది. గజాయు నాశచేమ సూచి ... నుపయోగించుకొనుట యారోగ్యమునకు భంగకరము.

తొలిమాలి యావుపాలు మునలియావు పాలకంటె మిక్కిలి యారోగ్యప్రదముగనుండును. ఇవ్వి శరీర పోషణకమూల్యకారకముగ నుండును.

పెద్దపెద్ద పట్టణములందును కేవలము మా గ్రామములయందును (పరిశుభ్రము పంతచోట్లు) పశువులగట్టివే ... మందురు. ఊరుబయట పచ్చికపట్టులు లేకుండుటచేనేం ... గడ్డి మేపుచుందురు. పట్టణములలోని గడ్డియైనను ... మురికి యుండుటచే ప్రాణముల నిలుపుట మేవలయు ... మాత్రమే మేపుచుందురు. కొన్ని గ్రామము అంతమయునని పాలు పిండుకొని గ్రామమునకు బయటనున్న గల పచ్చిగడ్డి పట్టుల మేతకు తోలుచుందురు. ఇట్టి పచ్చికపట్టులుండుట పశుజాతి పాలయందెక్కువ జీవాణువులుండుటచే ఈ పాలాసరించునంతటి మేలు ఇతరములో సరింపవు.

(గేదెపాలు బఱ్ఱెపాలు)

మనదేశమునందు బఱ్ఱెలావులతో సమానముగ నున్నవి. కాని పాశ్చాత్యదేశములయందు బఱ్ఱెలు మిక్కిలి తక్కువయగుటచే (బహుశః లేవేమో) పాశ్చాత్యవైద్యగ్రంథములయందు నీ పాలనుగురించి విశేషముగ నేమియు కొన్పించదు. అవుపాలకంటె గేదెపాలు చిక్కనయందును జీర్ణమగుటకూడ నావుపాలకంటె కొంచెము కష్టము. ఈ పాలయందు వెన్న కూడ ఎక్కువగనుండును. సాధారణముగ శరీర పరిశ్రమ చేయు వారలకును వ్యవసాయదారులకును పస్తానులకును గేదెపాల ప్రశస్తముగ పరిగణింపబడుచున్నవి. కాని ఎక్కువ బుద్ధి సూక్ష్మగమగుటచే సాధారణముగ వానిపాలు త్రాగిన పోవరితన మేర్పడునని కొందరి యాశయము. దేశీయ వైద్యగ్రంథములు పసిపిల్లలకును స్త్రీలకును వృద్ధిగ్రస్తులకును రోగపడి లేచినవారికిని గేదెపాలు ... ఆచారమును విశేషించును. ఇవి సులభముగ జీర్ణముకాని హేతువుచే వృద్ధులుగూడ వీటిని బహిష్కరించుట ముఖ్యము.

మేకపాలు

మనదేశమున నావుపాలు బఱ్ఱెపాలు తరువాత మేకపాలకు ప్రచారమధికము. ఈ పాలావుపాలకంటె రుచియందును బలమునందునుకూడ తక్కువకాని యావుపాలకంటె సులభముగ జీర్ణమగును. ఇవి శరీరమునకు చలువజేయును. అల్పాహమౌను [మూత్రము] వచ్చునట్లు చేయుటగాని మూత్రవిసర్జనమగునపుడు లింగము మంటమనుటగాని వేడిచేసినందున కలిగినట్టి సమయమున మేకపాలతమును తగ్గించి శరీరమును సమశీతోష్ణగతికి తెచ్చును. సాధారణముగ మేకపాలు రక్తగతరోగము రక్తవిరేచనములు మూలశంకపైత్యజ్వరములు దగ్గు మొదలగు నష్టజ్వరవ్యాధులయందు మంచిఫలమొసంగును. కావున నుష్ణతత్వశరీరులకివి యుపయోగకరములు.

గొఱ్ఱెపాలు

దీనిపాలు కొంచెము వగరుగనుండి త్రాగుటకింపుగనుండును. వీనియందొక విధమగు దుర్గంధముకూడ నుండుటచే ఈపాల దుర్లభముగ త్రాగరు. కాని గొఱ్ఱెపాలయందు కొవ్వుపదార్థము విశేషముగ కలదు. అతిమూత్ర వ్యాధులయందును, మూత్రాశయమునందలి పెచ్చు తగ్గులకును కూడ గొఱ్ఱెపాల చక్కని యౌషధము. నీ పాల క్రియమున కట్టిపెట్టి శుక్లనష్టమును నిర్వర్తించును. శుక్లనష్టముచే బాధపడువారు రసౌషధసేవనము మాని నియమముగ గొఱ్ఱెపాలను పుచ్చుకొనుచుండినచో నమ్మకమును కొందగలరు. ఈపాలను తేనెతో చేర్చి సేవించిన పుష్టికరమగును.

ఒంటెపాలు

దీనిపాలుకూడ ఉప్పగనుండును. కాని దీనియందు క్రొవ్వుపదార్థము మిక్కిలి తక్కువ. ఇది యన్ని జాతులయాకులను తినుచుండుటచే దీని పాలయందు వ్యాధులను మాన్పు విశేష గుణమొకటి గలదు. సాధారణముగ చర్మవ్యాధులయందుపయోగించుదురు.

గాడిదపాలు

గాడిదపాలు ఆయుర్వేద గ్రీకుదేశపు వైద్యులచే మిక్కిలి చలువనిచ్చునదిగ పరిగణింపబడినవి. క్షయరోగ సంబంధములగు వ్యాధులయందీ పాల యుపయోగమును మిక్కిలిగ లిఖించినారు.

చనుబాలు (స్తన్యము)

యౌవ్వనవతియు పరిశుభ్రమగు నాహారమును గ్రహించునదియు నారోగ్యవతియునగు నాడుదాని చనుబాలు మిక్కిలి చలువనిచ్చును. సులభముగ జీర్ణమగును. రక్తమునందలి జీవకణముల వృద్ధిచేయును. ఈ పాలు ... కలవు. ... మంచిమందు ... శ్రేష్ఠమగు ... తెలిసిన సారాంశమావుపాలు సర్వోత్కృష్టమనియు ... పాలను ... ఆరోగ్యప్రదములనియు తెలిసినది. కాని కొందరికెట్టి త్యాజ్యములు.

పాలు పుచ్చుకొనతగనివారు

అవుపాలి క్రిందివ్యాధిగ్రస్తులు త్రాగకూడదు. మూత్రకృచ్ఛ్రము (Contracted Kidney) వరిబీజ (Hernia) అపస్మారము (pilepsy) సన్నిపాతవాయువు (Apoplexy) మొదలగు వ్యాధులకివ్వి విరోధకారణము.

పాలుత్రాగుటకు పరిమాణము

సాధారణముగ బ్రతుకునట్టి మనుష్యునకు దినమునకొకటి ... గ్లాసులపాలు ప్రమాణము. అధికముగ త్రాగినచో మనుష్యునకేవిధమగు జబ్బును కలుగదు. మనము సాధారణముగ పాలను పానీయముగ పరిగణించుటయే కాని యాహారముగ గణింపము. ఆకారణమున మనము ఏదెడి యాహారపరిమితి ననుసరించి పాలను త్రాగునపుడు సరిపడునట్లు త్రాగకపోవుటయును (అనగా హెచ్చుగ త్రాగుటయే సంభవించును) పాలు త్రాగునపుడు కొంచెము కొంచెముగా గడగడ త్రాగుటయు మనకజీర్ణహేతువులగుచున్నవి. దీనిచే మనము భయపడి పాలు వ్యాధికారణములని దురూహకు తావొసగుచున్నాము. తగుమాత్రముగ బుద్ధిపూర్వకముగ పుచ్చుకొనునపుడు నెమ్మదిగ కొంచముగ త్రాగుటయు ముఖ్యవిధి.

ముగింపు

కేవల క్షీరాహార నియమమనుసరించుట మనుష్యునకు కొనసాగలేనట్టిదని చాల నాహారముగ ఉపయోగించి దీనియందలి యుక్తిగుణమును గ్రహింతురు గాక. వైద్యగ్రంథములయందు వ్యాసములందలి జంతువుల పాలను గురించియే గాక ఎక్కువగల జంతుజాలముల క్షీరగుణములను సహితము వివరించియున్నారు. కాని యన్నియు క్షీరహారములు నాసక్తచిత్తుల కనవసరమును. గ్రంథవిస్తరమును ... కథన సౌందర్యహాయక మగ్గున ... కొన్నిటనికాగ్రత్తవి వదలిపెట్టిని ... సక్తచిత్తులైన ... గలరని ... ప్రకాశకపు గుణదీపికలను ... కోరవసు ... పాలతో సమానమైనది ... విశేషముగ చున్నది ఒక్కొక్క వ్యాధి కొక్కొక్క ఒక్కొక్క వృక్షము యొక్క యో పాలు పరమౌషధము గనుకొన్నించుచున్నది. వివిధ జంతుజాలములు వృక్షజాలములయందు క్షీరగుణము గోక్షురమునందున్నదనుట గమనింపదగిన విషయము. అట్టిచో నీ జంతుజాలము నిరర్థకమెగదాయని ప్రశ్నించరు కాబోలు! అట్టనుకొనరు సాహసింపజాలను. గాని గోక్షీరమునందలి యమూల్య గుణములన్నియు ... యులేదని మాత్రమే నిరాఘాటముగ చెప్పగలను. మూల్యవర్షపదార్థయగు భగవంతుని సృష్టి వైచిత్ర్యమును వివరించుటకు కూడ కొంత కాలమేయనుచు వింతగాదని విరమించుచున్నాడను.

విన్నారా?

కొండు టేబిల్ సమావేశము పూర్తి అయింది, కాని భారతదేశానికి ఇవ్వాల్సిందేమి టాయని ఆలోచనలో యున్నాడు రాంసే

* * * *

లండను కాన్స్టిట్యూషనల్ క్లబ్బులో ఇదివరకే నేను భారతదేశము కమినియను ప్రతిపత్తి నర్హురాలని ఉపన్యసించానే, ఏమవుతుందాయని పళ్లు నెలి వేస్తున్నాడు లెస్లి విల్సన్

* * * *

సైమను నివేదికయే సంతృప్తికరముగా లేదని చెప్పిన, ఈసమావేశం దేమిటాయనిచూచా ప్రపంచములో మునిగి తేల్తోన్నాడు పెన్నరు బ్రాక్వే

* * * *

ఈజన్మంలో డొమినియను ప్రతిపత్తి భారతదేశానకు దొరకనేరదని యంటినే మందేముగునాయని పశ్నకొనుచున్నాడు చర్చిలు ప్రభువు

* * * *

డొమినియను ప్రతిపత్తి కొఱకు పాటుపడ్డానని విఱ్ఱవీగి, ఫెడరల్లో లీనమై భారతదేశానికి ఏ మొగముతో వెళ్లాలియని శంకిస్తున్నాడు సర్ ఫజల్ హక్.

* * * *

బ్రాహ్మణేతరుల కొఱకు సీట్లను రిజర్వుచేయిస్తానని డాబులుకొట్టి ఏమీలేక వట్టిచేతుల్తో బొంబాయిరేవు దిగటం ఎలాగనని విచారంలో యున్నాడు పాత్రో మహాశయుడు.

* * * *

నేను తక్కువ పలాయనా సమయానుకూలముగా నడువాలె అదిమంచిగని తలచుకొంటూ మహాత్ముని యెదుటకు ఎలా వెళ్లగలనని తప్పటడుగులువేస్తున్నాడు సప్రూ.

* * * *

వంశంపావనమైందనుకొని ఎగిరిననేను దేశీయ సంస్థాన ప్రజలకొరకు చేసిందేమిటాయని తలగుడ్డ కళ్లమీదికి కట్టాగు మోచర్ల మహానుభావుడు.

* * * *

ఇంతయార్భాటముచేసి చివరకు సున్నయేనా? యని కుందుచున్నది, భారతజనని.

"సత్యం"

ప్రధానమంత్రిగారిచ్చిన దేమి?

(బ్రిటిషు సామ్రాజ్యాభిమాని)

లాహోరు కాంగ్రెసు గానయ్యను, వేసుకొని భిక్షగా నైనను స్వరాజ్యమును శీకరింప జనిన ప్రతినిధుల రొండు ఛేదిల్ కాన్ఫరెన్సున డి ఉత్త చేతులతో తిరిగి వచ్చుచున్నారు. వారి మొలలన్నిటిని సానుభూతి వీక్షణము లతోను వారి అంతము మిలసన్నిటిని మందస్మితములతోడను సంభావించి తుదకు అత్తవారింటికి పోవు నాతునికి బోధ, అనుభవము గల పెద్దలమాటల వన్నింపుమనియు" వాలిమిరాల్చి పాలగవలయునని కొన్ని సుద్దులు చెప్పి మెక్డనాల్డుగారు వారిని సాగనంపిరి. పాపము వారుమాత్రమేమి చేయగలరు? చర్చిలు టీవరు ప్రభృతుల వన్నగు కన్సర్వేటివు నాయకుల గర్జనలకును లాయిడుజార్జి ప్రభృతుల లిబరల్ ప్రభృతుల రోషనిశ్వాసములకును అదరి బెదరి నేడో రేపో తమ అధికారమంత చెరుగునేపోయినని కంపించుచు దినమొక గండముగా లేబరు గవర్నమెంటువారు కాలము గడుపుచున్నారు. లేనిపెద్దతికముపహించి తమకుతాము నాయకులై దేశమును విలువన్నను పాటింపక సమావేశమున కరిగినవారు భారతప్రతినిధులు ఒకరికి పార్లమెంటులో ప్రబలముగు అధికారము లేదు ఇంగ్లాండు భారతీయుల విశ్వాసమునకు దూరులు ఇట్టి యిరంతు పక్షముల వారు స్వేచ్ఛను సొందబడిరి. వెట్లు చేయగలరు? ... వైరాగిమాడికి ... కాదా"

గత అక్టోబరులో స్టైమసాయిగారు చేసిన ప్రకటనను, నేడు మెక్డనాల్డుగారు ఇచ్చిన మాటలతో సూచించిన విధానమునకును సారాంశములో ... యించుకేనియు భేదము లేదు, మాటల మెరుగులు, మంత్రిగారి ప్రసంగమున భారతదేశమున కిచ్చుకొనియు ... ప్రపత్తి ... నాడు ఇర్విను గారు ప్రకటించినది రక్షణనియమములతో గూడిన బాధ్యతాయుత స్వపరిపాలనము నేడు మెక్డనాల్డుగారు గ్రహించినది కూడనదియే, ఫెడరల్ గవర్నమెంటు అని ఒక క్రొత్త పదము మాత్రము వాడిరి, వారు ఇర్విను గారు ... సైన్యము ఉద్యోగావళి ఆర్థిక విషయములు అల్పసంఖ్యాకుల ప్రపత్తి, గూర్ఖ రక్షణములు గోరిరి నేడు మెక్డనాల్డుగారు కూడ అపాటియే పాడిరి. నాడు ఇర్విను గారు అనవాయోగ్యమును ఉపసంహరించిన రాజకీయ నిర్బంధితుల విడుదల చేసెదనని చెరవాడిరి నేడు మెక్డనాల్డుగారు ... మొప్పజెప్పిరి నాటిది నేటిది ఒకే రాగము ఒకటే పాట"

కాని భారతీయులలో కొందఱు అనవసరమగు ఉత్సాహముతో ఆరాటముతో చంకలు గొట్టుకొనుచున్నారు వారి యానందము కారణము ఫెడరలు విధాన సిద్ధాంత స్వీకరణమట! కాని యీపాటికి దానికింత కాతర మేలనో తెలియదు ఫెడరలు విధానము కేవలము నేటి యూనిటరీ విధానమునంటి ఒక పరిపాలనా పరికరము మాత్రమే ఇదివఱకొక్క సమితి ఒక్క కోటనుండి పరిపాలన ... బదులు నేడు పది సమితులు పది నానాలనుండి ... మన్నరు కాని మనకు నేడు కావలసినది ఈ పరిపాలనా యంత్రము యొక్క ఆకారము గాని మార్పుగాని పరిపాలనా శక్తియములో మార్పుండవలెనని మనము గాఢముగ కోరుచున్నాము ఈ మార్పుద్దియునిన పరిపాలనా యంత్రము యూనిటరీ యైనను కాక ఫెడరలైనను సరే, అది భారతదేశపు ప్రజలకు బాధ్యత వహించి యుండవలెను ప్రభుత్వమే స్వరూపము దాల్చినను ప్రజల యధికారమునకు, ఆజ్ఞలకును, లోబడి యుండవలెను ఇట్లు లేనిచో ప్రభుత్వము యూనిటరీరూపము దాల్చినను అది నిరంకుశమే ... ౧౯౧౪ వ సంవత్సరమునకు పూర్వపు జర్మని దేశపు ప్రభుత్వము కూడ కొంతవఱకు ఫెడరలు విధానమే. కాని అందులో ప్రజల కణుమంతయేని అధికారము లేకుండెను. దీనికి కారణము, ఆనాటి ప్రభుత్వము ప్రజలకు బాధ్యత వహింపక ఫెడరేషనులోని వివిధ రాష్ట్రముల సామంత ప్రభువులకు బాధ్యత వహించియుండెను అట్లనే నేటి భారతదేశము ఫెడరలు గవర్నమెంటు ప్రజలకు బాధ్యత వహింపక, వేరొక అధికార వర్గమునకు బాధ్యత వహించినచో, దానివలన భారతీయుల కించుకేనియు లాభము లేదు

భారతదేశపు బ్రిటిషు పరిపాలనా చరిత్ర యీ యనుమానమును బలపఱచుచున్నది ౧౯౧౯ వ సంవత్సరమున బాధ్యతాయుత ప్రభుత్వము పేరట ఎన్నడును ఎచ్చటను కని విని యెఱుగని వింతయగు ద్వంద్వవిధానము (Dyarchy) ను తెచ్చిపెట్టిరి అట్లనే ఫెడరలు విధానము పేరట యింక యెట్టి విచిత్రమగు బొంకువును మన మాకుగొనుటకు అప్పగింతురోయని శంక జనించుచున్నది ఇంతియేకాక మెక్డనాల్డు గారి ప్రసంగమే సంశయములను దృఢపఱచుచున్నది వారు ప్రభుత్వము వారి తరపున చేసిన ప్రకటనలో తాము భారతదేశమునకు దోహినియము ప్రపత్తి నొసగుదుమని చెప్పరైరి అట్లు చెప్పియుండినచో మనకు విస్మయము ... ప్రపత్తి తెలిసియుండెడిది కాని వారట్లు చేయక, భారతదేశపు ప్రభుత్వము కేంద్ర రాష్ట్రీయ శాసన సభలకు కొన్ని మినహాయింపులను లోబడి బాధ్యతవహించునని నుడివిరి. కాని ప్రతి ప్రభుత్వమునకు ... పట్టులవదగెడి ఉద్యోగవర్గ సైన్యము ఆర్థికములలోనే ఈ మినహాయింపు లుంచుటచే శాసనసభలకు గల యధికారము నట్టి బూటకమని తేలుచున్నది. ఇంతియేకాక దేశములో శాంతి నెలకొల్పుటకై శాసన నిర్మాణములో కూడ గవర్నరు జనరలు గారికి కొంత స్వతంత్రాధికారముండవలెనట ఇట్టి శక్తియుక్త ప్రభుత్వముపై శాసన సభలకు గల యధికార మేమిటో స్ఫురించుచున్నది

ఈ ఫెడరల్ గవర్నమెంటులో ఇతరదేశములందెచ్చటను గానరాని విచిత్ర మొకటి గలదు. నేడు ఫెడరల్ గవర్నమెంటు అమలులోనున్న అమెరికా, కెనడా, జర్మని, స్విట్జర్లాండు ఆస్ట్రేలియా దేశములలో కేంద్రశాసన సభలో వివిధ రాష్ట్రముల ప్రజా ప్రతినిధులు సమావేశమగుదురు కాని మన కేంద్రసభలో అట్లుకాదట, బ్రిటిషు ఇండియా ప్రతినిధులందఱు ప్రజా ప్రతినిధులట కాని సంస్థానపు ప్రతినిధులు మాత్రము ప్రజా ప్రతినిధులు కారు వారు సంస్థాన ప్రభువుల ప్రతినిధులు" ఇది యెంతయు శోచనీయము! ఈ విచిత్ర శాసనసభ ఎట్లు పనిచేయునో చూడవలసి యున్నది యెట్లు పరిణమించునో గమనించవలెను ప్రజాపక్షపాతులగు బ్రిటిషు ఇండియా ప్రతినిధులును నిరంకుశ ప్రభువుల ఏజంట్లగు సంస్థానపు ప్రతినిధులును ఒక్క సభలో సామ్యముగా, సరసముగా, ఐకమత్యముతో ఎట్లు పనిచేయగలరో మాకు గోచరముగుట లేదు. అదియుంగాక యీ ఫెడరలు విధానము సంస్థానపు ప్రజల స్వత్వముల విషయము మించుకేనియు ప్రస్తావింపలేదు. అమెరికాలో ప్రతి రాష్ట్రము యొక్క ప్రాథమిక హక్కులను కేవలము రాష్ట్రీయ ప్రభుత్వముల దయాధర్మములపై విడిచిపెట్టక ఫెడరల్ విధానచట్టమే (Federal constitution) నిర్ధారణ చేయుచున్నది. అట్టియేర్పాటు సంస్థానపు ప్రజల విషయమున అత్యావశ్యకము. ఇట్టివెన్నియో లోపములుగల ఈ ఫెడరలు విధానము మనకు నిరర్థకము. ఇందులో బాధ్యతాయుత స్వపరిపాలనా సూత్రము సంపూర్ణముగ చొప్పించబడలేదు ... లేనిచో ఈ ఫెడరలు విధానము నేటి ... పేరుమార్పు దప్పు వేఱొండు యుండదు

బహిరంగ లేఖ

భారత ఇండస్ట్రియల్ కంపెని లిక్విడేటర్ గారగు ఏ. వి. నటరాజ అయ్యరు గారికి

ఆర్యా, మేము వాటాదారులము పొందతలచిన ద్రవ్యమును బోగొట్టుకొని యుంటిమి ఆట్టిచో తాము ఉదారకులవలె బయలుదేరి మాకంతయు నోట్ఠీసులిచ్చి మావలన చిల్లర బాకీలను వసూలు చేసి కొంత కెక్కించెదమని నోటీసు లిచ్చి వసూలు చేసిరి ఇట్లు ఆగష్టు నెలలో అనగా ౫-౬ నెలల క్రిందట మాదగ్గర పైకము వసూలు చేసి నేటి వఱకు మాకు ఏమియు కొంచెముకూడ నొసంగలేదు. పైకము సమకూర్చి దివాలా తీయించిన పై ఆసామీ ఏ ఏ గారికి తమకును భేదమేమి? తామా విషయములో నేమేమి వ్యవహారములు జరుపుచున్నారో తెలుపగలరు మా పైకము వెంటనే చెల్లింపకున్న తమపై కోర్టులో అభియోగము తేబడును

ఇట్లు వాటాదారుడు

దువ్వంతాలుకాపై మొకద్దమా

అవ్వలు తాలుక్దారు వాదిగను, దువ్వం తాలుకాదారు ప్రతివాదిగను నుండుట.

మిర్యాలగూడెము డివిజన్ అవ్వలుతాలుక్దారు నవాబు ఫఖరొద్దీన్ అలీఖాన్ సా॥ సుమారు రెండుమూడు నెలలనుండి సెలవుపై నున్నారు. వీరి పదవిపై తాత్కాలికముగా మిర్యాలగూడెము తహసీల్దారు సా॥ పనిచేయుచున్నారు.

గల్లినా బాదు, మెదకు సూబేదారు సా॥ ఈ నెల రెండవ వారమున దౌరాకొరకు మిర్యాలగూడెము వెళ్లిరని తెలియుచున్నది.

డివిజన్ అఫ్సరగు నవాబు ఫఖరొద్దీన్ అలీఖాన్ సా॥ పై ప్రభుత్వ పక్షమున నొక షికాయతీ మొకద్దమా పేషు అయినదని వదంతిగలదు ఈ మొకద్దమా విచారణ ఇస్పెందారు ౧౫ వ తేది నుండి ప్రారంభమైనది.

ప్రథమమున జిల్లా అవ్వలు తాలుక్దారుసా॥ పక్షమున గోపాలరెడ్డి, నారాయణరెడ్డి వకీలు గారలు వకాలతునామా దాఖలుచేసిరి. కాని ప్రతివాది వకీలగు రాయి హేమచంద్రరు హైకోర్టు వకీలు గారి ఆక్షేపణవలన తహసీల్దారు సా॥ పైరవికారుగ నుంచబడిరి. వారి పక్షమున వకాలతునామా దాఖలు చేయబడెను. పై తేదినాడు ౧౧ గంటలకు విచారణ ప్రారంభమయ్యెను. ప్రతివాది వకీలుగారు చట్టము ప్రకారము అధికారుల చెడు చర్యగూర్చి చాలానైనను, దరఖాస్తు నైనను, ఇస్తిగాసానైనను పేషు కావలయును అని ఆక్షేపణ యొనర్చిరి. ఇందుపై వాది వకీళ్లు మరునాడు దరఖాస్తు పేషు చేయుటకు వ్యవధి కోరిరి. ఇస్పెందారు ౧౬ వ తేది నాడు అవ్వలు తాలుక్దారుగారి మురాసిలా నేరముల పట్టికతో సహా సూబేదారు గారి వద్ద వకీళ్లు పేషు చేసిరి. మూడు గంటల వేళ విచారణ చేయుటకు నిర్ణయింపబడెను. ఆ సమయము వరకును వకీళ్లు రాలేదు. మూడు గంటల పిదప వచ్చిరి దావాదరఖాస్తు ౧౯ వ తేదినాడిచ్చుటకు వాయిదా వేయబడెను.

ఈ మొకద్దమా ముందు ఫౌజ్దారి విధానముపై నడుపబడుననని తెలియుచున్నది.

పది నేరములలో దిగువ మూడు నేరములు ముఖ్యమైనవి.

(౧) లంచములు తీసికొనుట

(౨) తన అధికారమునకు లోబడిన ప్రాంతమునందు ఋణము గైకొనుట.

(౩) తీర్పులలో సవరింపులు చేయుట.

ఈ మొకద్దమా మిర్యాలగూడెములో విచారింపబడు చున్నది.

(హైదరాబాదు న్యూసు సర్వీసు)

దాసబోధ

చిత్రపటాలంకృతము ౪౫౦ పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తికి గురువు ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మను దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వాంశములున్నవి, రానడే, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము గాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలో ఇది నాలుగవ కుసుమము. వెల పోస్టేజీకాక రు 4—8—0 లు మాత్రమే. కావలెనన్నచో ... కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

REG No N 45 REG. NM.o 2185

గోలకొండపత్రిక
తూర్పు బజారు హైదరాబాదు దక్కన్.
సంవత్సరము చందా
రు. ౭—౦—౦
[illegible] ,, ౩—[illegible]
విడి పత్రిక [illegible]